తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
బుధవారం
03.04.2024
పేజీలు : 08
Follow :

# ముగ్గురిని బలిగొన్న అత్తింటి వేధింపులు

## కరీంనగర్ రూరల్ మండలం బొమ్మకల్‌లో విషాద ఘటన


ఆత్మహత్యకు పాల్పడ్డ తల్లి,కూతరు, మృతి చెందిన కుమారుడు

**కొడుకుకు పురుగుల మందు తాగించి తల్లి ఆత్మహత్య**

**కూతురి, మనవడి మరణాలు తట్టుకోలేక మృతురాలి తల్లి కూడా ఆత్మహత్య**

**కరీంనగర్ బ్యూరో, ఎప్రిల్ 02 (జనంసాక్షి) :** అత్తింటి వేధింపులు భరించలేక కొడుకుతో సహా తల్లి ఆత్మహత్య చేసుకున్న సంఘటన కరీంనగర్ రూరల్ మండలం బొమ్మకల్ గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం బోమ్మకల్ గ్రామానికి చెందిన గద్దె వెంకటేశ్వరచారికి ఇద్దరు కూతుర్లు వీరిలో చిన్న అమ్మాయి అయినా ముగ్ధం పురం శ్రీజ(26)ను వరంగల్ చెందిన ముగ్ధం పురం నరేష్ కి ఇచ్చి మూడు సంవత్సరాల క్రితం వివాహం చేసినారు. వారికి కుమారుడు ఆర్విన్(11నెలల 25 రోజులు) గత కొద్ది రోజుల నుండి మృతురాలి భర్త నరేష్ , అత్త సుజాత, మామ కేశవచారి అదనపు కట్నం కోసం వేధించడం జరుగుతుందన్నారు. ఇదే క్రమంలో గత మార్చి నెల 29వ తేదీన అదనపు కట్నం కోసం మృతురాలని కొట్టి పుట్టింటికి పంపించారు. త్వరలో జరిగే కుమారుడి పుట్టినరోజు సందర్భంగా కార్యక్రమం గురించి మంగళవారం ఉదయం భర్తకు ఫోన్ చేయగా భర్త, అత్తమామలు ఫోన్లో తీవ్ర దుష్భాషణ చేస్తూ పుట్టినరోజుకు నీ ఇష్టం వచ్చినట్టు చేసుకోమని అన్నారు. అట్టి మాటలను మానసికంగా కృంగిపోయిన శ్రీజ మంగళవారం ఇంట్లో ఎవరు లేని సమయంలో క్రిమిసంహారక మందును మొదట కొడుకుకు త్రాగిపించి తర్వాత ఆమె త్రాగి ఆత్మహత్య చేసుకుంది. కుమారుడు ఇంటిలోని మృతి చెందగా తల్లిని హాస్పిటల్ తీసుకెళ్లగా చికిత్స పొందుతూ మృతి చెందింది. ఇదే సమయంలో ఆసుపత్రిలో కూతురు చావును తట్టుకోలేక వారి తల్లి జయప్రద బాధతో ఇంటికి వెళ్లి అదే పురుగుల క్రిమిసంహారక మందలు త్రాగి ఆత్మహత్య చేసుకుంది. కుటుంబ సభ్యులు గుర్తించి ఆమెను ఆసుపత్రి తరలించారు. ప్రస్తుత ఆమె ఆసుపత్రిలో చికిత్స పొందుతు చనిపోయింది. తన కూతురు, మనువడు, భార్య ఆత్మహత్య

మిగతా 3లో..

# తుక్కుగూడ జనజాతర సభను విజయవంతం చేయాలి

**నేషనల్ మేనిఫెస్టో కమిటీ చైర్మన్, మంత్రి శ్రీధర్‌బాబు**



**మంథని, (జనంసాక్షి) :** ఏప్రిల్ 6 వ తేదీన తుక్కుగూడలో తెలంగాణ జన జాతర సభను నిర్వహించబో తున్నామని కాంగ్రెస్ పార్టీ నేషనల్ మేనిఫెస్టో కమిటీ చైర్మన్, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డితో పాటు పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు సభ ప్రాంగణాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మీడియాతో మాట్లాడుతూ.. రాహుల్ గాంధీ ఆలోచన మేరకు జన జాతర సభ నిర్వహిస్తున్నామని తెలిపారు. తుక్కుగూడలో అసెంబ్లీ ఎన్నికల ముందు బహిరంగ సభ నిర్వహించి ఎన్నికల మేనిఫెస్టోను ఇక్కడే విడుదల చేయడం జరిగిందని, తమ ఆరు గ్యారెంటీ లతో పాటు మేనిఫెస్టోను నమ్మి ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలబెట్టారని అన్నారు. ఇప్పుడు లోక్ సభ ఎన్నికల

మిగతా 3లో..

# వేసవి సెలవులు ముగిసేలోగా పాఠశాలల్లో మరమ్మతులు పూరిచేయాలి

**కామారెడ్డి జిల్లా జితేష్ వి పాటిల్**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 2 (జనంసాక్షి)**

వేసవి సెలవులు ముగిసేలోగా జిల్లాలోని ఆయా పాఠశాలల్లో మరమ్మతు పనులు చేయాలని కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆదేశించారు. అమ్మ ఆదర్శ పాఠశాల అమలు, కమిటీల ఏర్పాటు, పనులు చేయించే విధానంపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయములోని సమావేశ మందిరంలో నీటి పారుదల, పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బీ, మున్సిపల్, టీఎస్ఈ డబ్ల్యూఐడీసీ, ప్యాకేజీ-9 ఈఈల తో కలిసి కలెక్టర్ మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ జిల్లాలో 1013 పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాల అమలు చేయడం జరిగిందని తెలిపారు. హెచ్ ఎమ్, మహిళా సంఘాలలోని సభ్యులతో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలను ఏర్పాటు చేయాలని సూచించారు.



ఆ కమిటీ ఆద్వర్యంలో స్కూల్ లలో తాగునీరు, తరగతి గదుల్లో చిన్న చిన్న మరమ్మతులు, టాయిలెట్లు, విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు తదితర సమస్యలను గుర్తించాలని ఆదేశించారు. ఆ కమిటీల ఆధ్వర్యంలో అన్ని మరమ్మతు పనులు చేయించాలని ఆదేశించారు. జాతీయ బ్యాంక్ లలో ఖాతాలు ఓపెన్ చేయాలని కలెక్టర్ సూచించారు. సమీక్షలో జిల్లా విద్యాశాఖ అధికారి రాజు, పీఆర్ ఈఈ సదాశివరెడ్డి, పరీక్షల విభాగం అధికారి లింగం, మండల విద్యా శాఖ అధికారి ఎల్లయ్య, అధికారులు పాల్గొన్నారు.



# రాజన్న సేవలో ఏఐసీసీ సెక్రటరీ

**వేములవాడ(జనంసాక్షి):** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని మంగళవారం ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ సెక్రెటరీ మహబూబునగర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చల్ల వంశీచందర్ రెడ్డి స్వామి వారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రాజన్నకిష్టమైన కోడెమోక్కు చెల్లించారు. ఆయన వెంట ప్రభుత్వ విప్ ,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్ ,కాంగ్రెస్ పార్టీ నాయకులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, సాగరం వెంకటస్వామి, కూరగాయల కొమురయ్య, కనికర రాకేష్, పుల్కం రాజు, తుం మధు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎండకాలంలో అప్రమత్తత అవసరం

**వడదెబ్బ తగలకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలి : జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**జన సంచారం అధికంగా ఉండే ప్రాంతాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆదేశం**



**పెద్దపల్లి(జనంసాక్షి):** ఉష్ణోగ్రతలు అధికంగా నమోదు అవుతున్నందున, తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ఎండ దెబ్బ తగలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోనీ సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి పెరుగుతున్న ఉష్ణోగ్రతల దృష్ట్యా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ఎండదెబ్బ తగలకుండా ప్రజలు జాగ్రత్తలు పాటించాలని, ఎండలో బయట తిరగవద్దని, అత్యవసర పరిస్థితి అయితే తప్ప ప్రజలు బయటికి రాకూడదని, మద్యాహ్నం 12 గంటల నుండి 4 గంటల మద్యలో ఎట్టి పరిస్థితులలో ఇండ్ల నుంచి బయటకు రావొద్దని అన్నారు. చిన్నారులు, వయోవృద్దులు ఇంటికే పరిమితం కావాలని, ప్రతి రోజు సరిపడ నీరు తీసుకోవాలని, వదులుగా ఉన్న దుస్తువులను ధరించాలని, బయటికి వెళ్ళేటప్పుడు గొడుగు లేదా టోపిని దరించాలని, ద్విచక్రవాహానాల పై సుదూర ప్రయాణాలు చేయకూడదని, సూర్యుని కిరణాలు శరీరంపై పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అలాగే ఎండలో పనిచేసే కార్మికులు తరచుగా నీటీతో పాటు ఓ.ఆర్.ఎస్. ద్రావణాన్ని తీసుకోవాలని తద్వారా వడదెబ్బ నుండి శరీరాన్ని కాపాడు కోవచ్చన్నారు. జిల్లావ్యాప్తంగా జన సంచారం అధికంగా ఉండే ప్రాంతాలలో వెంటనే చలి వేంద్రాలను ఏర్పాటు చేయాలని, రైల్వే స్టేషన్, బస్ స్టాప్ , మార్కెట్లు తహసిల్దార్ కార్యాలయం ,ఎంపీడీవో కార్యాలయం, మండల పంచాయతీ కార్యాలయం, ప్రభుత్వ కార్యాలయాలలో చలి వేంద్రాలను ఏర్పాటు చేసి, మంచినీరు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చూసుకోవాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా అధికంగా ఎండదెబ్బ తగిలే అవకాశం ఉన్న వర్గాలను గుర్తించాలని, వారి

మిగతా 3లో..

# నిబంధనలు ఉల్లంఘిస్తే కఠినచర్యలు

**బహిరంగ ప్రదేశాల్లో మద్యంపై నిషేధాజ్ఞలు కొనసాగింపు అనుమతి లేని డ్రోన్, డీజే సౌండ్స్‌పై చర్యలు..**



**గోదావరిఖని(జనంసాక్షి):** సాధారణ పౌరులు ప్రధానంగా మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రామగుండం కమిష నరేట్ పరిధిలో మంచిర్యాల, పెద్దపల్లి జోన్‌లలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడంపై అమల్లో ఉన్న నిషే ధాజ్ఞలను పొడగిస్తున్నామని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి మద్యం ప్రియులు పాల్పడు తున్న ఆగడాలపై పలు ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో ఈ చర్యలు తీసుకున్నామని తెలపడం జరిగింది. మద్యం సేవించి వీధుల్లో రోడ్లపైన అసభ్య పదజాలంతో మాట్లా డటం, అన్ని వర్గాల ప్రజలకు ఇబ్బందిగా పరిణమిం చిం దని, మద్యం ప్రియులు ఆగడాలకు కళ్లెం వేయడంలో పాటు ప్రజల భద్రత రక్షణ కోసం నిషేధాజ్ఞలు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ నిషేధాజ్ఞలు 01-04-2024 నుండి 01-05-2024 వరకు కొనసాగుతాయని తెలి పారు. పరిస్థితుల ప్రభావం దృష్ట్యా ఈ కాలం పరిమితి పొడిగించబడే అవకాశం ఉందని అన్నారు. ఐపీసీ-188, హైదరాబాద్ నగర పోలీసు చట్టం, ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టప రమైన చర్యలు తీసుకుంటామని సిపి హెచ్చరించారు.

**డీజే,డ్రోన్‌లపై నిషేధాజ్ఞలు పొడగింపు..**

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల, పెద్దపల్లి జోన్‌లలో డీజే సౌండ్‌ల వినియోగంపై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలు పొడగించమని అని సిపి తెలిపారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశామని అన్నారు. చిన్నపిల్లలు వృద్ధులు రోగులు, విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలగకుండా, శబ్ద కాలుష్యం నుంచి కాపాడేందుకు భారీ సౌండ్‌లతో కూడిన డిజె సౌండ్ వినియోగం పై నిషేధాజ్ఞలు విధించారు. వివిధ కార్యక్రమాల సందర్భంగా ప్రజల సమీకరణ, ప్రదర్శనల కోసం డీజే సౌండ్ల వినియోగిస్తున్నారని అయితే వివిధ కార్యక్రమాల నిర్వహణకు మైక్ సెట్ వినియోగం తప్పనిసరి అని అనిపిస్తే సంబంధిత డివిజన్ ఏసిపిల అనుమతి పొందాలని సూచించారు. ఏయే ప్రాంతాల్లో ఏ మేరకు

మిగతా 3లో..

## ఘనంగా సర్వాయి పాపన్న వర్ధంతి

**హుజూరాబాద్, ఏప్రిల్ 2 (జనంసాక్షి) :** బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అని తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు తాళ్ళ పెల్లి రమేష్ గౌడ్ అన్నారు. గౌడ సంఘం నాయకుల ఆధ్వర్యంలో మంగళవారం సర్వాయి పాపన్నగౌడ్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. సైదాపూర్ క్రాస్ రోడ్డులోని సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ...బడుగు బలహీన వర్గాల కోసం సర్వాయి పాపన్న చేసిన పోరాటం మరువలె నిదన్నారు. పేద కుటుంబంలో పుట్టి దేశం గర్వించదగ్గ వ్యక్తిగా పేరు ప్రతిష్టలు సంపాదించారని కొనియాడారు. సర్వాయి పాపన్న పోరాట స్ఫూర్తిని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ తాళ్ళపెల్లి శ్రీనివాస్ గౌడ్, మాజీ కౌన్సిలర్లు చింత శ్రీనివాస్, భీమగోని సురేష్, గౌడ సంఘం నాయకులు పంజాల రాంశంకరౌడ్, కమలాకర్ గౌడ్, పెరుమాండ్ల సదానందం, బొనగాని కుమార్, ఎల్లయ్య, కెక్కర్ల సారయ్య, పంజాల శ్రీధర్, అనపురం తిరుపతి, దాసరి ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## గీతా విద్యాసంస్థల చైర్మన్‌కు ప్రతిష్టాత్మక పురస్కారం

**వేములవాడ ఏప్రిల్ 2 (జనంసాక్షి)**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ వాస్తవ్యుడు గీత విద్యా సంస్థల చైర్మన్ ఆయా చితుల జితేందర్ కు నంది ప్రతిభ పురస్కారం అవార్డు లభించింది. శిఖర ఆర్ట్స్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో వివిధ రంగాలలో సేవలందిస్తున్న ,రాణిస్తున్న ప్రతిభా వంతులను తెలంగాణా రాష్ట్ర వ్యాప్తంగా ఎంపిక చేసి నంది ప్రతిభా పురస్కారాలు – 2024 రవీంద్ర భారతిలో సోమవారం అందజేశారు. వేములవాడ కు చెందిన అయాచితుల జితేందర్ రావు గత 17సంవత్సరాలుగా విద్యారంగం లో గీతా విద్యాసంస్థల ఆధ్వర్యంలో గీతా జూనియర్ కళాశాల, వైష్ణవి డిగ్రీ కళాశాలను నిర్వహిస్తూ ఎంతో మంది పేద విద్యార్థులకు ఉచితంగా విద్యను అందిస్తూ వారి అభ్యున్నతి కి పాటుపడుతూ ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దినందుకు నంది పురస్కారంతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన తండ్రి ఆశయాలను నెరవేర్చడానికి కృషి చేస్తానని,పేద పిల్లల కు ఆర్థిక సాయం తో పాటు ఉచిత విద్య అందిస్తానని, విద్యార్థుల అభ్యున్నతికి పాటు పడతానని అన్నారు. తెలంగాణా విశిష్ట అతిథిగా దైవాజ్ఞ శర్మ, ముఖ్యఅతిథిగా కథా రచయిత జేకే భార్గవి, సభాధ్యక్షులు రంగస్థల నటులు ఉమామహే శ్వర్,ఆర్గనైజర్ ఉప్పులేటి నవీన్,విష్ణు, అశోక్,బాలకిషన్ తదితరులు పాల్గొన్నారు.



# సకాలంలో ధాన్యం కొనుగోలు చేయాలి

### అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్

**మంథని మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన అదనపు కలెక్టర్**



**మంథని, (జనంసాక్షి) :** జిల్లాలో రైతులు పండించిన ధాన్యాన్ని మద్దతు ధర పై సకాలంలో కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ మంథని మండలంలో పర్యటించి మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ.. యాసంగి 2023–24 సీజన్ కు సంబంధించి మద్దతు ధర ప్రకారం ధాన్యం కొనుగోలు జరిగిందని అదనపు కలెక్టర్ తెలిపారు. రైతులు తమ పంటకు మద్దతు ధర సాధించడానికి నాణ్యత ప్రమాణాలు పాటించాలని, ధాన్యాన్ని బాగా ఆరబెట్టి చెత్త, తాలు, మట్టి పెడలు, రాళ్లు లేకుండా శుభ్రపర చాలని అన్నారు. నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ కొను గోలు కేంద్రాలకు నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం పంట తీసుకొని రావాలని అదనపు కలెక్టర్ కోరారు. ధాన్యం విక్రయించే సమయంలో రైతులు తమ ఫోన్ నెంబర్ ను ఆధార్ కార్డు, బ్యాంక్ ఖాతాకు లింక్ చేసి తీసుకుని రావాలని, ధాన్యం విక్రయించే సమయంలో ఓటిపి కోసం సెల్ ఫోన్ తీసుకుని రావాలని , ఆధార్ కార్డు , పట్టాదార్ పాస్ పుస్తకం బ్యాంక్ ఖాతా పుస్తకం తమ వెంట తీసుకుని రావాలని అన్నారు.కోనుగోలు కేంద్రంలో అవసరమైన మౌళిక వసతులను సరి చూ సు కొని అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు నిమిత్తం అవసరమైన వాహనాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకొని, సకాలంలో ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల నుంచి సంబంధిత మి ల్లర్లకు తరలించాలని, రైస్ మిల్లు వద్ద ధాన్యం కోత కాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు.

# రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలి

**- రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి**

**- బిఆర్ఎస్ వై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావుల రాజలింగారెడ్డి**



**హుజూరాబాద్, ఏప్రిల్ 2 (జనంసాక్షి) :** రైతులు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారని, ఆరు గాలం కష్టపడి పండించిన వంటకు ఆశించిన స్థాయి లోగిట్టుబాటు ధర లభించడం లేదని, కొన్ని చోట్ల సరైన సమయంలో సాగు నీరు విడుదల చేయకపోవడంతో పంటలు ఎండిపోయాయని, తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని టీఆర్ఎస్ వై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావుల రాజలింగారెడ్డి డిమాండ్ చేశారు. మంగళ వారం ఆయన హుజురాబాద్ లో విలేకరులతో మాటా డుతూ...ఇటీవల కురిసిన అకాల వర్షాలతో పంట నష్టం జరిగిందని అన్నారు. పంట నష్టం అంచనా వేసి ఎకరాకు రూ. 10 వేలు అందిస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించినప్పటికీ ఇంతవరకు పరిహారం అందలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే పరిహారం అందించి రైతులకుఉపశమనం కలిగించాలని డిమాండ్ చేశారు. ఒక్కో ఎకరాకు రైతులు రూ.20 నుండి రూ.30 వేల వరకు పెట్టుబడి ఖర్చులవుతున్నాయని, ప్రభుత్వం ప్రకటించిన రూ.10 వేల పరిహారం రైతులకు ఏమాత్రం సరిపోదన్నారు. కావున పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.25 వేల చొప్పున నష్టపరిహారం చెల్లించి న్యాయం చేయాలని కోరారు.యాసంగి సీజన్ వడ్ల కొనుగోళ్లు ప్రారంభమైనందున తక్షణమే పూర్తి స్థాయిలో వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడంతోపాటు క్వింటాలుకు రూ.500 బోనస్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఇతర పంటలకు సైతం బోనస్ అందించాలని కోరారు. ప్రతి ఏటా తాలు, తేమ, తరుగు పేరుతో క్వింటాలుకు 4 నుండి 6 కిలోల చొప్పున రైతులు నష్టపోతున్నారని, మిల్లర్లతో సంబంధం లేకుండా వడ్లను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిందని, ఇచ్చిన మాట ప్రకారం కొనుగోళ్లు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని రాజా లింగారెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఇందిరమ్మ రైతు భరోసా కింద రైతులతోపాటు కౌలు రైతులుకు ఎకరాకు రూ.15 వేలు, భూమి లేని వ్యవసాయ కూలీలలకు రూ.12 వేలు ఇవ్వాలని, రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీని తక్షణమే అమలు చేయాలని, మహాత్మాగాంధీ ఉపాధి హామీ పథకాన్నీ వ్యవసాయ పంటలకు అనుసంధానం చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రైతు కమిషన్ ను ఏర్పాటు చేయాలని, సమగ్ర పంటల బీమాను అమలు చేసి రైతులతోపాటు రైతు కూలీలు, భూమిలేని రైతులకు సైతం బీమా పథకాన్ని వర్తింపజేయాలన్నారు. కొత్త సాగు విధానంతోపాటు పంటల సమగ్ర ప్రణాళికను విడుదల చేయాలని, ఈ అంశాలను జిల్లా కలెక్టర్, ముఖ్యమంత్రిల దృష్టికి తీసుకెళ్లి తక్షణమే అమలయ్యేలా చూసి, కష్టాల్లో ఉన్న రైతులను ఆదుకోవాలని లింగారెడ్డి కోరారు.

## ఎమ్మెల్యే మక్కన్ సింగ్‌ను కలిసిన రామగిరి లావణ్య

**మంథని(జనంసాక్షి ):** మహిళ కాంగ్రెస్ పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షురాలుగా ఇటీవల నూతనంగా నియమకమైన రామగిరి మండలం ముస్త్యాల గ్రామ తాజా మాజీ సర్పంచ్ రామగిరి లావణ్య మంగళవారం రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాగూర్ ని మర్యాద పూర్వకంగా రామగుండం ఎమ్మెల్యే ఆఫీస్ లో కలిశారు. మక్కన్ సింగ్ రాజ్ ఠాగూర్ ని శాలువాతో సన్మానించారు. ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాగూర్ లావణ్య కు శుభాకాంక్షలు తెలియజేసి, మహిళ కాంగ్రెస్ ను పెద్దపల్లి జిల్లాలో మరింత బలోపేతం చేయాలని సూచించారు.

## రైతులను ఆదుకోవాలి

కలెక్టర్ కు వినతి పత్రం



**పెద్దపల్లి,ఏప్రిల్ 02(జనంసాక్షి) :** పెద్దపల్లి కలెక్టర్ కార్యాలయంలో బి అర్ ఎస్ పెద్దపల్లి ఇంచార్జీ దాసరి మనోహర్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే అధ్వర్యంలో రైతుల పక్షాన నిలబడి కాంగ్రెస్ ప్రభుత్వం పంటకు 500 రూపాయలు బోనస్ గా ఇస్తానన్న మాట వెంటనే అమలు చేయాలని పెద్దపల్లి కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కి వినతి పత్రాన్ని పెద్దపల్లి నియోజకవర్గం నాయకురాలు దాసరి ఉష నాయకులతో కలిసి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘు వీర్సింగ్, ఎంపీపీ స్రవంతి,శ్రీనివాస్. సంపత్ యాదవ్,బిఅర్ఎస్ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## 'గాయత్రి'లో జాబ్ మేళా



**పెద్దపల్లి(జనంసాక్షి) :** స్థానిక పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి డిగ్రీ పీజీ కళాశాలలో 05/04/2024 శుక్రవారం రోజున ఉదయం 9:30 గంటలకు క్యాంపస్ డ్రైవ్ ( జాబ్ మేళా ) నిర్వహించడం జరుగుతుందని కళాశాల కరస్పాండెంట్ అల్లెంకి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు .ప్రముఖ కంపెనీలు విప్రో, ఐడిబిఐ బ్యాంక్, జీకే సాఫ్ట్ సొల్యూషన్స్, టీం లీజ్ డిజిటల్ మరియు యన్నిక్ టెక్ కంపెనీలు పాల్గొనడం జరుగుతుందని గాయత్రి డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో చదివే తృతీయ సంవత్సరం బిఎస్సి,బీకాం విద్యార్థులు మరియు పూర్వ విద్యార్థులు పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియో గపరచుకోగలరు అని తెలియజేశారు. వివరాలకు గాయత్రి డిగ్రీ మరియు పి.జి.కళాశాల, క్రిస్టియన్ కాలనీ,పెద్దపల్లి. వివరాలకు సంప్రదిరించగలరు సెల్ నంబర్ 8309594634,9533166174.

# ఓటు హక్కు సద్వినియోగం చేసుకోవాలి

**- వేములవాడ ఏఆర్ఓ, ఆర్డీఓ రాజేశ్వర్**

**- స్వీప్ ఆధ్వర్యంలో వేములవాడలో 5కే రన్**

**వేములవాడ(జనంసాక్షి):** భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని వేములవాడ ఏఆర్ఓవేములవాడ ఆర్డీఓ రాజేశ్వర్ పేర్కొన్నారు. రానున్న లోక్ సభ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకోవాలని అవగాహన కల్పించేందుక ఆధ్వర్యంలో కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశాల మేరకు వేములవాడ పట్టణంలో 5కేరన్ ను తెలంగాణ చౌక్ నుంచి తిప్పాపూర్‌బస్టాండ్ దాకా మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ రాజేశ్వర్ మాట్లాడుతూ వోటర్ హెల్ప్ లైన్ యాప్ లో అందుబాటులో ఉన్న సేవలు, ఓటు హక్కు నమోదుకు అర్హత వయసు, ఆన్లైన్, ఆఫ్ లైన్ లో ఓటు హక్కు ఎలా నమోదు చేయాలి, ఫారం నెంబర్ 6 వినియోగం, ఈ ఏడాది మార్చి 31వ తేదీ వరకు 18 సంవత్సరాల వయసు నిండిన వారు ఓటును నమోదు చూసుకోవాలని సూచించారు. ఓటు హక్కు వినియోగించు కునేలా విద్యార్థులు అవగాహన కల్పించాలని కోరారు. ఈ 5 కే రన్ లో స్వీప్ నోడల్ అధికారి, అడిషనల్ డీఆర్డీఓ గొట్టే శ్రీనివాస్, డి.ఎస్.పి నాగేంద్ర చారి, జిల్లా స్పోర్ట్స్ అండ్ యూత్ అధికారి రాందాస్, వేములవాడ నియోజక వర్గంలోని వివిధ మండలాల తహసీల్దార్లు, విద్యార్థులు తదితరులు ఉన్నారు.



## ముగ్గురిని బలిగొన్న అత్తింటి వేధింపులు

చేసుకోవడానికి నరేష్, సుజాత, కేశవ చారి కారణమని తండ్రి గద్దె వేంకటేశ్వర చారి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కరీంనగర్ రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## నిబంధనలు ఉల్లంఘిస్తే కఠినచర్యలు

ఏ స్థాయిలో మైక్ సెట్ లో వినియోగించాలో ఉన్నాయని పేర్కొన్నారు.ఈ నిషేధాజ్ఞలు 01-04-2024 నుండి 01-05-2024 వరకు కొనసాగుతాయని తెలిపారు పరిస్థితుల ప్రభావం ఈ కాలం పరిమితి పొడిగించబడే అవకాశం ఉందని అన్నారు.ఐపీసీ-188 హైదరాబాద్ నగర పోలీసు చట్టం, ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి హెచ్చరించారు.

## తుక్కుగూడ జనజాతర సభను విజయవంతం చేయాలి

ముందు తుక్కుగూడలో బహిరంగ సభ నిర్వహిస్తున్నామని, రాష్ట్ర ప్రజలందరికీ అభివృద్ధి, సంక్షేమంలో ముందుకు నడుస్తున్నామని తెలిపారు. ఈ జనజాతర సభకు ప్రధాన నాయకులందరూ హాజరు అవుతున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద సంఖ్యలో ప్రజలు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు హాజరై విజయవంతం చేయాలని మంత్రి శ్రీధర్ బాబు పిలుపునిచ్చారు.

## ఎండకాలంలో అప్రమత్తత అవసరం

పని వేళలలో అవసరమైన మార్పులు చేయాలని, ఉపాధి హామీ పనుల నిర్వహణకు సంబంధించి జాగ్రత్తలు తీసుకోవాలని , జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రతి పారిశుధ్య కార్మికుడికి తప్పనిసరిగా స్టీల్ థర్మాస్ వాటర్ బాటిల్ అందించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.చర్మం పై ఎర్రటి దద్దుర్లు, చర్మం పొడిబారడం లాంటివి చర్మం పై వస్తున్న మార్పులను గమనించాలని, అధిక శరీర ఉష్ణోగ్రత, అలసట, నోరు ఎండి పోవడం, తలనొప్పి, ఒళ్లు నొప్పులు, వాంతులు, జ్వరం వంటి లక్షణాలు కనిపిస్తే సమీప ఆసుపత్రులలో సంప్రదించి లేదా 108 కు ఫోన్ చేసి అవసరమైన చికిత్స,మందులు పొందాలని అన్నారు. ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకొని ఈ వేసవికాలంలో ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కలెక్టర్ కోరారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి డీ. మాధవి, జిల్లా పంచాయతీ అధికారి ఆశలత, డిఆర్డిఓ రవీందర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, ఎంపీడీవోలు, మహిళా సంఘాలు,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## జీడీకే ఓసీపీ-5 ఉత్పత్తి సాధించడం గర్వకారణం..

గోదావరిఖని(జనంసాక్షి) :జీడీకే ఓసీపీ-5లో 2023-24 సంవత్సరానికి గాను నిర్దేశించిన ఉత్పత్తిని సాధించినందుకు గాను రామగుండం ఏరియా-1 జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొని ఓసీపీ- 5 అధికారులు,సూపర్వైజర్‌లను, కార్మికులను అభినందించినారు.ముందుగా జీడీకే ఓసీపీ-5 అధికారులు, కార్మికులు జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ పులేబోకే శాలువాతో సన్మానించారు. జీఎం మాటాడుతూ ఓసీపీ-5లో నిర్దేశించిన 30 లక్షల టన్నుల ఉత్పత్తికి గాను 35 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి చేసినందుకు చాలా ఆనందంగా ఉందని కార్మికులు అందరూ సహాయ సహకారాలతో సాధించామని అన్నారు.అనంతరం అధిక ఉత్పత్తి సాధనలో కృషి చేసిన ఆరుగురికి క్యాష్ అవార్డు జనరల్ మేనేజర్ చేతులమీదుగా అందజేసినారు.ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఆఫీసర్ కే.చంద్రశేఖర్, బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ పొనుగోటి శ్రీనివాస్, రామస్వామి, ప్రాజెక్ట్ ఇంజనీర్ ఎన్వి రావు, కాలరీ మేనేజర్ అనిల్ గాబలే, గుర్తింపు సంఘం బ్రాంచ్ సెక్రటరీ అరెల్లి పోశం, ఏరియా వైస్ ప్రెసిడెంట్ మదన మహేష్, ఓసీపీ-5 పిట్ సెక్రటరీ గుర్రం ప్రభుదాస్ పాల్గొన్నారు.



# సింగరేణిలో అద్దెవాహనాల డ్రైవర్‌ల శ్రమదోపిడి

**- చట్ట ప్రకారం వేతనాలు, అలవెన్సులు, సిఎంపిఎఫ్ అమలు చేయాలి..**

**- ఓసీపీ-5 కన్వేయన్స్ డ్రైవర్‌ల సమావేశంలో ఏఐటియుసి నాయకులు..**



**గోదావరిఖని, 2 ఏప్రిల్, (జనంసాక్షి) :** సింగరేణిలో పనిచేస్తున్న కన్వే యన్స్ (అద్దె వాహనాలు) డ్రైవర్లపై అధికారులు, సంస్థ చిన్నచూపు చూస్తోందని, కనీస వేతనాల చట్టాన్ని అమలు చేయడం లేదని, వారికి అరకొర వేతనం, ఉద్యోగ భద్రత, సీఎంపీఎఫ్ అమలు చేయకుండా వాహనాల యాజమానులు శ్రమదోపిడీకి గురి చేస్తున్నారని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి అనుబంధ సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి నగర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.ఎ.గౌస్,ఆర్జీ వన్ బ్రాంచి కార్యదర్శి శనగల శ్రీనివాస్ పేర్కొన్నారు.సోమవారం సాయంత్రం గోదావరిఖని భాస్కర్‌రావు భవన్లో జరిగిన డ్రైవర్‌ల సమావేశం లో వారు పాల్గొని మాట్లాడుతూ అద్దె వాహనాల డ్రైవర్లు కావడంతో సింగరేణి వ్యాప్తంగా ఉన్నతాధికారులు వారి అవసరాల కోసం కార్లు, బొలెరో వాహనాలను అద్దెకు తీసుకుంటూ వాటిపై పనిచేస్తున్న డ్రైవర్లకు చాలీచాలని వేతనాలు చెల్లిస్తుండడంతో ఇబ్బందులు పడుతున్నారని వారన్నారు. సింగరేణి నిబంధల ప్రకారం స్కిల్డ్ కాంట్రాక్టు కార్మికుడికి దినసరి వేతనం రూ.734 (టీఏ, డీఏ అదనం) లెక్కన అన్ని అలవెన్సులు కలుపుకొని నెలకు రూ.34,200 వేతనం ఇవ్వాల్సి ఉండగా, వాహనాల నిర్వాహకులు రూ.15 వేల నుంచి రూ.19 వేల వరకు చెల్లిస్తుండడంతో కాంట్రాక్టు కార్మికులు శ్రమదోపిడీకి గురవుతున్నారని వారు ఆరోపించారు.సింగరేణి నిబంధనల ప్రకారం కార్మికుడికి వేతనం చెల్లించినట్లుగా రుజువు చూపిస్తేనే వాహన యజమానికి సంస్థ పరంగా బిల్లులు మంజూరవుతాయని వారు పేర్కొన్నారు, దీనికి భిన్నంగా వాహన యజమానులు కొత్త ఒరవడికి నాంది పలికారని సంస్థ నుంచి బిల్లులు పొందేందుకు ప్రతీ కార్మికుడికి రూ.36,500లు వేతనం చెల్లించినట్లుగా బ్యాంకుల్లో జమ చేస్తారని, ఈ ఆధారాలను సంస్థకు సమర్పించగానే వాహన యజమానికి బిల్లులు మంజూరవుతాయి, బిల్లులు చేతికందిన వెంటనే తిరిగి కార్మికుల నుంచి దాదాపు సగం వేతనం వెనక్కి తీసుకుంటున్నారని డ్రైవర్ లు అంటున్నారని వారు తెలిపారు. అలాగే 2021 ఏప్రిల్ నుంచి 2023 అక్టోబర్ వరకు కార్మికులకు రావాల్సిన వేతన ఏరియర్స్‌ను సంస్థ వాహన యజమానులకు బ్యాంకు ఖాతాల్లో జమ చేసినా వాటిని డ్రైవర్లకు అందజేయలేదని వారు పేర్కొన్నారు.అదేవిధంగా కన్వేయన్స్ డ్రైవర్లకు కోల్‌మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ (సీఎంపీఎఫ్) అమలు చేయాల్సి ఉన్నా యజమానులు నిర్లక్ష్యం వహిస్తున్నారని వారు ఆరోపించారు. అనంతరం సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని ఓసిపి 5 లో పనిచేస్తున్న కన్వేయన్స్ డ్రైవర్ ల నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగిందని ఏఐటియుసి నాయకులు ఎం.ఎ.గౌస్, శనగల శ్రీనివాస్ లు పేర్కొన్నారు. గౌరవ అధ్యక్షులుగా గండి ప్రసాద్, గౌరవ సలహాదారులు లుగా మాదన మహేష్, గుర్రం ప్రభుదాస్, అధ్యక్షులుగా ఆనంద్, కార్యదర్శిగా సంజీవ్, సహాయ కార్యదర్శిగా హలీం, ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా తిరుపతి,జాఫర్, చారీతో పాటు మరికొంతమంది డ్రైవర్ లను ఎన్నుకోవడం జరిగిందని వారు తెలిపారు.ఈ సమావేశంలో ఏఐటియుసి నాయకులు మాదన మహేష్, గండి ప్రసాద్, గుర్రం ప్రభుదాస్, ఎస్.కె.సోహెల్, బి.సమ్మయ్య పాల్గొన్నారు.

# బొగ్గు ఉత్పత్తి సాధించిన కార్మికులకు, సూపర్వైజర్‌లకు, అధికారులకు అభినందనలు..

**- కార్మికులకు ప్రోత్సాహక బహుమతులు, స్వీటు బాక్స్‌లు ఇవ్వాలని డిమాండ్..**

**- గుర్తింపు పత్రాలు రానప్పటికీని మేనిఫెస్టో ప్రకారం సమస్యలను పరిష్కరిస్తున్నాం: ఏఐటీయుసి నాయకులు..**



**గోదావరిఖని, 2 ఏప్రిల్, (జనంసాక్షి) :** సింగరేణిలో 2023-2024 ఆర్థిక సంవత్సరంలో కంపెనీ నిర్దేశించిన 70.02 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించిన సందర్భంగా సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి పక్షాన కార్మిక సోదరులకు, ఉద్యోగులకు, సూపర్ వైజర్లకు,అధికారులకు మరియు మహిళా కార్మిక సోదరీమణులకు శుభాకాంక్షలు, అభినందనలు తెలుపుతున్నామని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం, బ్రాంచి సహాయ కార్యదర్శి రంగు శ్రీనివాస్‌లు పేర్కొన్నారు.మంగళవారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్లో జరిగిన ఏఐటియుసి కార్యకర్తల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి సాధించినందున కార్మికులందరికి ప్రోత్సాహక బహుమతులు, స్వీట్ బాక్స్‌లు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.ఏఐటియుసి గుర్తింపు సంఘం గా ఉన్న సమయంలో 2012 వరకు కార్మికులకు ప్రోత్సాహక బహుమతులు, స్వీట్ బాక్స్ లు ఇప్పించడం జరిగిందని, గత గుర్తింపు సంఘం టిబిజికెఎస్ పది సంవత్సరాలుగా గుర్తింపు సంఘం గా ఉండి కార్మికుల కు ప్రోత్సాహక బహుమతులు, స్వీట్ బాక్స్‌లు ఇప్పించడంలో నిర్లక్ష్యం వహించారని వారన్నారు.మరుగున పడేసిన వీటిని ఇప్పించేందుకు యాజమాన్యం మాట్లాడి కృషి చేస్తామని వారు తెలిపారు. గుర్తింపు పత్రాలు రానప్పటికీని మేనిఫెస్టో ప్రకారం ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు ఏఐటియుసి కృషి చేస్తుందని, అందులో భాగంగా కార్మికుల పిల్లలకు విద్యను అందించడం కోసం 1975లో ఏఐటియుసి కృషితో అన్ని డివిజన్లలో పాఠశాలలు ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రస్తుతం కార్మికుల పిల్లలు మెరుగైన విద్య ను అభ్యసించేందుకు సిబిఎస్ఇ సిలబస్ కు ప్రోత్సాహం ఇస్తున్నారని, దీని వల్ల కంపెనీలో ఈ అవకాశం లేనందున వేల రూపాయలు ఖర్చు చేసి ప్రైవేటు స్కూల్స్‌లో తమ పిల్లలను చదివిస్తున్నారని,దీని వల్ల కార్మికులు ఆర్థికంగా నష్టపోతున్నారనే ఆలోచన తో ఏడవ సారి జరిగిన గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఏఐటియుసి తమ మేనిఫెస్టో లో కార్మికుల పిల్లలకు సెంట్రల్ సిలబస్ సౌకర్యం అందించాలని ఈ డిమాండ్ పెట్టడం జరిగిందని, అందులో భాగంగా యాజమాన్యం సింగరేణిలో సెంట్రల్ సిలబస్ అందించేందుకు కార్మికుల అభిప్రాయ సేకరణ కోసం సర్క్యులర్ జారీ చేసిందని వారన్నారు. అదేవిధంగా సింగరేణి కార్మిక కుటుంబాలకు శుద్ధి చేసిన నీటిని సరఫరా చేయాలని ఏఐటియుసి గత కొన్ని సంవత్సరాలుగా పోరాటాలు చేయడం జరిగిందని, ఈ డిమాండ్ ను కూడా మేనిఫెస్టో లో చేర్చడం జరిగిందని, దీని పై పలు సార్లు యాజమాన్యం తో మాట్లాడి గత నెలలో ఆర్జీ వన్ ఏరియా లో గ్రావిటీ ఫిల్టర్ ల ఏర్పాటు కోసం భూమి పూజ కూడా చేయడం జరిగిందని వారు తెలిపారు.ఏఐటియుసి నాయకులు బోయిన స్వామి, తాని రాజబాబు, ఉప్పులేటి తిరుపతి, దాసరి అనిల్, జే.దేవయ్య, సదా మల్లేశ్, బండారి శ్రీనివాస్, టి.మల్లయ్య, దాసరి రామస్వామి, సూర్య, మైసయ్య, మేకల గట్టయ్య, నస్పూరి గట్టయ్య, సంగి సమ్మయ్య, పదాల ఉదయ్, రవి, దేవేందర్ రెడ్డి, వేముల అశోక్, భాస్కర్ తో పాటు ఆఫీసు కార్యదర్శి తొడుపునూరి రమేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## రేషన్ అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు

**జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్**

**పెద్దపల్లి,ఏప్రిల్ 02(జనంసాక్షి) :** రేషన్ బియ్యం అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్ తెలిపారు .మంగళవారం జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్ ఓదెల మండలంలోని రేషన్ దుకాణాలను ఎన్ఫోర్స్మెంట్ సిబ్బందితో కలిసి తనిఖీ చేశారు.రేషన్ షాప్ నంబర్ 20ని తనిఖీ చేసినప్పుడు 4.50 క్వింటాళ్ల రేషన్ బియ్యం నిల్వలలో తేడా ఉన్నట్టు గుర్తించి , ఈ రేషన్ బియ్యం నల్ల బజారుకు తరలించినట్టుగా భావించి తెలంగాణ రాష్ట్ర ప్రజా పంపిణీ వ్యవస్థ నియంత్రణ ఉత్తర్వులు 2016 ప్రకారం కేసు రిజిస్టర్ చేసి కలెక్టర్ కు నివేదిక సమర్పించారు.ఈ సందర్భంగా జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి మాట్లాడుతూ ఎవరైనా రేషన్ డీలర్లు అక్రమాలకు పాల్పడితే కఠినమైన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.ఈ తనిఖీలలో సంబంధిత అధికారులు తదితరులు జిల్లా పౌర సరఫరాల అధికారి వెంట ఉన్నారు.

## అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా పాఠశాల అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**



**పెద్దపల్లి, ఏప్రిల్ 02(జనంసాక్షి) :** ప్రభుత్వ పాఠశాల పరిస్థితులను మెరుగుపరచడానికి పిల్లలకు మెరుగైన విద్య అందించడానికి అమ్మ ఆదర్శ కమిటీలు సకాలంలో పాఠశాల అభివృద్ధి పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ తో కలిసి అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా పాఠశాల అభివృద్ధి పనులపై మహిళా సంఘాలు సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,ప్రభుత్వ పాఠశాలల నిర్వహణ బాధ్యతను స్థానిక మహిళా సంఘాలకు అప్పగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, ఇకపై అమ్మ ఆదర్శ కమిటీలు పాఠశాలల నిర్వహణలో కీలకపాత్ర పోషిస్తాయని, ప్రధానోపాధ్యాయులు , స్థానిక గా మహిళా సంఘం సభ్యులు కలిసి అమ్మ ఆదర్శ కమిటీలుగా రూపొందించామని అన్నారు.మహిళా సంఘాలు ప్రత్యేక శ్రద్ధ కనబరిచి పాఠశాల అభివృద్ధి పనులు నాణ్యతతో జరిగేలా చూడాలని, ఒక పాఠశాల నిర్మాణ పనులను అధికారులు పూర్తి చేసి మహిళా సంఘాలకు డెమో లా వివరిస్తారని కలెక్టర్ తెలిపారు. మన పిల్లలు చదువుకునే పాఠశాలలో అత్యంత శ్రద్ధ వహించి మౌలిక వస్తువుల కల్పన పనులు సకాలంలో పూర్తయ్యే విధంగా చూడాలని కలెక్టర్ కోరారు.అమ్మ ఆదర్శ కమిటీల వద్ద 25 వేల రూపాయల నిధులు అందుబాటులో ఉంటాయని, వీటిని ఎటువంటి అనుమతి లేకుండా పాఠశాల కోసం ఖర్చు చేయవచ్చని అన్నారు.జిల్లా విద్యాశాఖ అధికారి డీ. మాధవి, జిల్లా పంచాయతీ అధికారి ఆశలత, డిఆర్డిఓ రవీందర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మత్స్య శాఖ జిల్లా డైరెక్టర్ గా ఎన్నికైన పోతరవేని క్రాంతి కుమార్ ని ఘనంగా సన్మానించి బోయిన్ పేట్ ముదిరాజ్ సంఘం నాయకులు



**మంథని, (జనంసాక్షి ) :** ఇటీవల పెద్దపల్లి జిల్లా కేంద్రంలో డిప్యూటీ రిజిస్టర్ బి. రామ్మోహన్ ఎన్నికల అధికారి సమక్షంలో జరిగిన మత్స్య పారిశ్రామిక సహకార సంఘం పెద్దపల్లి జిల్లా బాడీ ఎన్నికల్లో జిల్లా డైరెక్టర్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన పోతరవేని క్రాంతి కుమార్ ని మంథని మున్సిపల్ బోయిన్ పేట్ చెందిన ముదిరాజ్ సంఘం నాయకులు మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా డైరెక్టర్ పోతరవేని క్రాంతి కుమార్ మాట్లాడుతూ.. మత్స్య కార్మికుల సమస్యల పరిష్కారాలకు మత్స్య శాఖ సహకార సంఘాల అభివృద్ధి కి ఎల్లవేళలా నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.అలాగే గత టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతి యేడాది చాలా ఆలస్యంగా నాసిరకం చేప పిల్లల పంపిణీ చేసేది అందువల్ల జూలై లో వేయాల్సిన చేప పిల్లలు అక్టోబర్ నవంబర్ లో చెరువులో వేయడం వలన చేప పిల్లల ఎదుగుదల లేక మత్స్య కారులు చాలా నష్టపోయేవారు అందువలన ఇప్పుడు కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం మత్స్య కారుల గురించి అలోచించి తగిన సమయంలో నగదు రూపేణ అందిస్తే మత్స్యకారులకు ఉపయోగదాయకంగా ఉంటుంది అని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు పోతరవేని లక్ష్మిరాజం, సబ్బని సమ్మయ్య, పోలు కనక రాజు,కుంట బద్రి,పోలు శివ,గుండా రాజు,బొజ్జ శ్రీను,బయ్య లింగయ్య, సబ్బని శంకర్, ముదిరాజ్ కులస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సింగరేణిలో లక్ష్యసాధనకు తోడ్పటునందించిన వార్షిక ఉత్పత్తి..ఉత్పాదకత..రవాణా



**గోదావరిఖని, 2 ఏప్రిల్, (జనంసాక్షి) :**ఆర్‌జీ-1 ఏరి యాలో లక్ష్యసాధనకు వార్షిక ఉత్పత్తి. .ఉత్పాదకతా..రవాణాలో తమ వంతుగా కృషి చేసిన ఆర్‌జీ-1 సెక్యూరిటీ సిబ్బందిని అభిన ందించిన ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ వీరారెడ్డి. మంగళవారం ఆర్‌జీ-1 జీఎం కార్యాలయంలో సెక్యూరిటీ ఆఫీసర్ రూమ్‌లో జీడీకే-5 చెక్‌పోస్ట్, 2-జంక్షన్ చెక్పోస్ట్‌లో 30.03.24 రోజున లక్ష్యసాధనకు వార్షిక ఉత్పత్తి ఉత్పాదకతాలో భాగంగా 558 అవుట్ ఫుట్ లారీ రవాణాలో తోడ్పడిన సెక్యూరిటీ సిబ్బందికి ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ చేతులమీదుగా స్వీట్ ప్యాకెట్లు పంపిణీ చేసినారు. రవాణా ఉత్పత్తిలో కృషి చేసిన సెక్యూరిటీ సిబ్బందిని అభినందించారు.ఇట్టి కార్యక్రమంలో జూనియర్ ఇన్స్‌పెక్టర్స్ ఉమేష్, అక్బర్, జమదర్ బోయిన ఓదెలు, ఆఫీస్ సూపరింటెండ్ భాస్కర్, రమేష్, ఎం.తిరుపతి, రాధాకృష్ణ, సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రమాదకరమైన విద్యుత్ స్తంభాల పరిశీలన



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 2 (జనంసాక్షి).** వేములవాడలోని ప్రమాద కరమైన స్తంబాలు, లైన్లను,ఇనుప స్తంభాలను మంగళవారము సెస్ చైర్మన్ చిక్కల రామరావు,సెస్ డైరెక్టర్ నామాల ఉమ లక్ష్మిరాజం పరిశీలించారు. సుమా రుగా 50 కి పైగా స్తంభాలు ప్రమాద కరంగా ఉండడంతో వెంటనే వాటిని తొలగించి నూతన స్తంభాలు వేస్తామ న్నారు. లూజ్ వైర్ల సమస్యను కూడా త్వరలో పరిష్కరిస్తామన్నారు.వారి వెంట సెస్ ఏడీఈ శ్రీధర్,ఏఈ సిద్ధార్థ, సిబ్బంది పాల్గొన్నారు.

# మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కూర బిక్షపతి



**ముస్తాబాద్ ఏప్రిల్ 2 (జనం సాక్షి)** ముస్తాబాద్ మండల కేంద్రంలోని మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కూర బిక్ష పతి, ఏకగ్రీవంగా ఎన్నుకో వడం జరిగింది ఆర్యవైశ్య సంఘం సభ్యులు ఈ సందర్భంగా కోరపక్షపతి మాట్లాడుతూ మండ లంలో ఆర్యవైశ్య సంఘ సభ్యులకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు నాకు సహకరించిన వారికి ఆర్యవైశ్య సంఘాన్ని మరింత అభివృద్ధి చేస్తాను ప్రతి ఒక్కరి చాయసాకారులు ఉండాలని అన్నారు ఈ కార్యక్రమంలో. నూతన కార్యవర్గ సభ్యులు ఉపాధ్యక్షులు గందేచంద్రం బండారి సత్తయ్య ప్రధాన కార్యదర్శి పప్పుల శ్రీకాంత్,సలహా దారులుగా మా శెట్టి లక్ష్మణ్, కూర సంతోష్ కోశాధికారి పప్పుల శ్రీనివాస్ కార్యవర్గ సభ్యులు బంధువుల శ్రీనివాస్, ఉప్పల చంద్రం, పప్పుల భద్రయ్య, అమర్, రాజేందర్, రమేష్, సురేందర్, గందె శ్రీనివాస్, కాసానగొట్టి శ్రీనివాస్, సతీష్, రవి, అంజయ్య శేఖర్‌పాల్గొన్నారు.

# వీణవంక లో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 314 వర్ధంతి వేడుకలు




**వీణవంక ఏప్రిల్ 2 (జనం సాక్షి)** వీణ వంక మండల కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 314 వర్థంతి వేడుకలను మండల గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగ సర్దార్ సర్వాయి పాపన్న చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ మూడు వందల సంవత్సరాల క్రితమే సాయుధ పోరాటం చేసి మొగుల ల సామ్రాజ్యాన్ని జయించి హైదరాబాద్ కోటను ఏలిన గొప్ప వ్యక్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని తెలిపారు. మండలంలో ప్రభుత్వ అనుమతి లేని మద్యం బెల్ట్ షాపులను పూర్తి స్థాయిలో నిషేధించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గీత కార్మిక సంఘం అధ్యక్షులు దొమ్మటి రాజమలు గౌడ్.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మ్యాడగోని బుచ్చయ్య గౌడ్.జిల్లా కార్యదర్శి గట్టు మధు.మ్యాడగోని శ్రీనివాస్ గౌడ్.పో న్నం కొండల్ గౌడ్.పూదరి అనిల్ గౌడ్. బొంగోని ఎల్లయ్య గౌడ్.మ్యాడగొని మొగిలి గౌడ్.తోడేటి శ్రీనివాస్ గౌడ్.పైడిమల్ల శ్రీనివాస్ గౌడ్.ఉయ్యాల రాజ్ గౌడ్. మ్యాడగోని శ్రీనివాస్ గౌడ్.గట్టు స్వామి గౌడ్. తో పాటు గౌడ కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 314వ, వర్ధంతి వేడుకలు




**మల్లాపూర్ ఏప్రిల్02(జనం సాక్షి)** మల్లాపూర్ మండలంలోని ఆయా గ్రామాలతో పాట సాతారం గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 314వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్దార్ సర్వాయి పాపన్నగౌడ సంఘం జిల్లా అధ్యక్షులు రంగు రామారావు, గ్రామ అధ్యక్షులు పోతవేణి కిషన్ గౌడ్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘ సభ్యులు , ఎంపీటీసీ గున్నాల శ్రీనివాస్ ,మాజీ ఎంపిటిసి గుర్రాల శ్రీనివాస్, గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ పోతర్ల ప్రవీణ్, సుద్దాల మురళి, పొడల నరసయ్య, గుర్రాల రాకేష్, బడే భూమయ్య, పోతవేణి మహేష్, ఔడాల శ్రీనివాస్ పోతవే నీ చిన్న రాజ్యం పోతవేన్ని తుక్కయ్య జంగా దేవత ముత్యం, బడే బాలు,గ్రామప్రజలు నాయకులు పాల్గొన్నారు

# మంత్రి శ్రీధర్ బాబు పరామర్శలు

**మంథని,(జనంసాక్షి) :** కరీంనగర్ సిటీ కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు సయ్యద్ అఖిల్ గుండెపోటుతో చనిపోగా వారి కుటుంబ సభ్యులను ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు పరామర్శించారు. కరీంనగర్ అభినవ్ హాస్పటల్ లో మంథని పట్టణానికి చెందిన మంథని రాకేష్ అనారోగ్యంతో ఉండగా వారి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకుని మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. ఆయన వెంట రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మక్కాన్ సింగ్ తదితరులు ఉన్నారు.



# మానసిక వికలాంగులకు భోజనము ఏర్పాటు



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి లోని స్ఫూర్తి మానసిక వికలాంగుల కేంద్రంలో ఆధ్వర్యంలో వికలాంగులకు భోజనం ఏర్పాటు చేశారు. కమాన్ పూర్ ఎల్లమ్మ బోనాల శుభ సందర్భంగా మంగళవారం హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని స్ఫూర్తి మానసిక వికలాంగుల కేంద్రంలో భోజనం, పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమం హెల్పింగ్ హ్యాండ్స్ మహిళా అధ్యక్షురాలు నారగోని సరిత ఆధ్వర్యంలో నిర్వహించగా, ఎల్లమ్మ బోనాల సంతోష సమయంలో తమతో పాటు నలుగురికి సంతోషాన్ని అందిస్తూ తమ వంతు సాయంగా నిలిచి ఈ కార్యక్రమానికి సహాయాన్ని అందించిన ఆసం శ్రీకాంత్ ,మెడగోని విజయ్, నారగోని సరిత ,మల్యాల విజయ్, గీసగొని శ్రీనివాస్, చెన్నూరి అభిలాష్ , ఇనగంటి రోహిత్ రావు లకు హెల్పింగ్ హ్యాండ్స్ అధ్యక్షులు నారగోని సతీష్ కృతజ్ఞతలు తెలియజేశారు.

## గోమాత రక్షణ కొరకు తగిన చర్యలు తీసుకోవాలి




**మంథని, (జనంసాక్షి) :** మంథనిలో అలాగే మంథని చుట్టూ పరిసర ప్రాంతాల్లో రంజాన్ పండగ సందర్భంగా గోమాతల అక్రమ తరలింపు, గో హత్యలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నందున గోమాత రక్షణ కొరకు తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ మంత్రపురి గౌతమేశ్వర గోశాల చైర్మన్ స్రవంతి విద్యాసాగర్ మంథని ఎస్సైకి మంగళవారం వినతి పత్రం సమర్పించారు. గోమాత రక్షణ కొరకు ప్రత్యేకమైన చెక్ పోస్టులు ఏర్పాటు చెయ్యాలని, అలాగే భారతీయతను మూలవైన గోమాత కు చట్ట పరంగా రక్షణ కలిపించాలని గోహత్యలకు పాల్పడిన వారిని చట్టపరంగా కఠిన చర్యలు తీసు కోవాలని వినతి పత్రంలో కోరారు. ఆయన వెంట ఎస్వీఆర్ వెంకటేష్ తదితరులు ఉన్నారు.

## పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ ఒక్క సీటు కూడా గెలవదు

## బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నర్సయ్య



**ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 02, (జనంసాక్షి) :** రైతుల పైన మోసలి కన్నీరు కారుస్తూ మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్ చేపట్టిన పొలం బాట ఎట్లున్నదంటే వంద ఎలుకలను తిన్న పిల్లి తీర్థయాత్రకు తిరిగినట్లు ఉందని బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య తీవ్రంగా విమర్శించారు. ఎల్లారెడ్డిపేట కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దొమ్మాటి నర్సయ్య మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హాయాంలో పంటలు ఎండిపోతే 10 సంవత్సరాల బిఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు కనీసం పావులా, రూపాయన్న ఇచ్చిండా, వడగల్లా వాన పడి పూర్తిగా ధ్వంసమై పాడైపోయి నష్టపోయిన రైతాంగానికి పంట నష్టపరిహారం ఇచ్చి ఆదుకున్న పాపాన పోలేదని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఒక సీటు కూడా బిఆర్ఎస్ పార్టీకి వచ్చే పరిస్థితి లేదనే ఉద్దేశంతో కేసీఆర్ పొలం బాట పట్టి పొలాల్లో తిరుగుతున్నాడని కేసీఆర్ ఎన్నిసార్లు తిరిగిన, ఎన్ని ఎత్తుగడలు, ఎన్ని వేశాలు, బాగోతాలాడిన తెలంగాణ ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని ఆయన విమర్శించారు. పగటిపూట బాగోతాలను బంద్ చేసి ఇప్పటికైనా మీరు చేసిన తప్పులను ప్రజల ముందు నిజాయితీగా ఒప్పుకొని ఫోన్ ట్యాపింగ్, కాలేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో నాణ్యత లోపం పై ప్రజల ముందు బహిరంగ క్షమాపణలు చెబితే కేసీఆర్ తమ కోసం నిజంగానే తిరుగుతున్నాడని రైతులు హర్షిస్తారేమో ఇలా తిరుగుతే బిఆర్ఎస్ విఫలమేనన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, యూత్ మండల అధ్యక్షులు బానోత్ రాజునాయక్, నాయకులు బండారి బాల్‌రెడ్డి, గంట బుచ్చాగౌడ్‌లు పాల్గొన్నారు.

## పోచమ్మ బోనాలు

**ముస్తాబాద్ ఏప్రిల్ 2 (జనం సాక్షి)** ముస్తాబాద్ మండల కేంద్రంలో శ్రీ మాడలేశ్వర ఆలయ ప్రతిష్ట ఉత్సవాల నేపథ్యంలో రజక సామాజిక వర్గం మహిళలు, డప్పు వాయిద్యాల మధ్య పోచమ్మ బోనాలతో నేత్రపర్వంగా శోభయాత్ర జరిపారు. అనంతరం గ్రామదేవతా పోచమ్మకు బోనాలను సమర్పించి మొక్కలు మొక్కుకున్నారు. గ్రామం పాడిపంటతో విలసిల్లాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం అధ్యక్షులు మిడిదొడ్డి సారయ్య, ఉపాధ్యక్షులు దీటి బాలయ్య, కోశాధికారి దీటి సత్తయ్య, కార్యవర్గ సభ్యులు కొత్తపెల్లి అంజయ్య, దీటి రాములు, పొన్నం బాలరాజు, తెర్లమద్ది యాదగిరి, దీటి నర్సింహులు సింగపూర్ సత్తయ్య, బాబు తదితరులు పాల్గొన్నారు.



## ఎంఎల్ఎస్ పాయింటును సందర్శించిన అదనపు కలెక్టర్

**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా మంథని ఎం.ఎల్.ఎస్ పాయింట్ ను మంగళవారం అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ సందర్శించారు. రేషన్ షాపులకు పంపిణీ చేయాల్సిన రైస్ నిలువలు, వాటి రికార్డులను ఎప్పటికప్పుడు నమోదు చేసుకోవాలని, గోదాం నిర్వహణకు సంబంధించి మరమ్మత్తులు, జాగ్రత్తలు ఏమైనా ఉంటే వెంటనే పూర్తి చేసుకోవాలని సందర్శించారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లైస్ కార్పొరేషన్ జిల్లా మేనేజర్ ఎమ్.శ్రీకాంత్, జిల్లా సహకార అధికారి శ్రీ మాల, వ్యవసాయ, సంబంధిత శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

## గౌడ సంఘం మండల అధ్యక్షులు పైడిమల్ల తిరుపతి గౌడ్




**సైదాపూర్(జనం సాక్షి ) ఏప్రిల్ 02:-** సైదాపూర్ మండల కేంద్రంలోని కొత్త బస్టాండ్ ఆవరణలో సర్దార్ సర్వాయి పాపన్న 314వ వర్ధంతి వేడుకలు కారు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పైడిపల్లి రవీందర్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పైడిపల్లి రవీందర్ గౌడ్ మాట్లాడుతూ ఊరు కొడితేనేమి ఫలం పల్లె కొడితేనేమి ఫలం కొడితే గోల్కొండనే కొట్టాలి అని 17వ శతాబ్దంలోనే దక్కన్ గడ్డపై మొదటిసారిగా బహుజన రాజ్యాన్ని స్థాపించిన తొలి బహుజన పోరాటయోధుడు సర్దార్ సర్వాయి పాపన్న (1650-1709). ఒక సాధారణ కులంలో జన్మించి ఆనాటి సామాజిక వ్యవస్థలోనున్న ఆధిపత్య కులాల అధికారాన్ని, బానిసత్వాన్ని ధిక్కరించి దళిత బహుజనులను రాజ్యాధికారం వైపు నడిపిన తొలి బహుజన రాజు 1960 దశకం తర్వాత ప్రపంచవ్యాప్తంగా చరిత్ర నూతన పొంతలు తొక్కింది.ప్రత్యామ్నాయ చరిత్ర నిర్మాణంలో విస్మరణకు గురైన ప్రాంతాలు, వ్యక్తుల అస్తిత్వ చరిత్ర నిర్మాణం ముందుకు వచ్చింది. ఈ నేపథ్యంలోనే 17వ శతాబ్దానికి చెందిన సర్వాయి పాపన్న గౌడ్ ప్రస్తావన మన ముందుకు వచ్చిందన్నారు. మండల అధ్యక్షులు పైడిమల్ల తిరుపతి గౌడ్ మాట్లాడుతూ ఆధిపత్య కులాల చరిత్రలో విస్మరణకు గురైన సర్వాయి పాపన్న గౌడ్ ప్రాసంగికత రోజురోజుకు ద్విగుణీకృతం అవుతున్న నేపథ్యంలో ఆయన చరిత్రను తెలుసుకోవాల్సిన అవసరం ఉందని తొలి బహుజన రాజ్యంవిజయం సాధించినవారి గురించే రాయబడిందే చరిత్ర అయ్యింది. క్షత్రియ రాజులు, అగ్రవర్ణ భూస్వామ్య కులాలవారు వారి ఎదుగుదలకు చేసే ఆక్రమణలు, దోపిడీలు, లూటీలను చరిత్ర గొప్ప పోరాటాలుగా, వారిని పోరాట యోధులుగా చిత్రీకరించింది. వారి ఆధిపత్యాన్ని ఎదిరించిన సర్వాయి పాపన్నను దోపిడీ దొంగగా చిత్రీకరించిందని దుర్గములు నిర్మించి, దుర్గములను సాధించి రాజ్యమును విస్తరించుకొన ప్రయత్నించినవాడు దొర గాక దొంగ యెట్లగును అని ప్రశ్నించిన మల్లంపల్లి సోమశేఖర శర్మ కోణంలో పాపన్న చరిత్రను అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందని పాపన్న తన 59 సంవత్సరాల కాలంలో ఖిలాషాపురం, షాపురం, కొలనుపాక, భువనగిరి ప్రాంతాలను ఆధారం చేసుకొని గోల్కొండ కోటను ఆక్రమించి తొలి బహుజన రాజ్యాన్ని స్థాపించిన పోరాట వీరుడు,భూస్వామ్య, బానిసత్వ ప్రభుత్వాలను ప్రత్యామ్నాయ సమాంతర బహుజన రాజ్యాన్ని ఈ గడ్డ మీద ఏర్పాటు చేసిన వీరుడి చరిత్రను ఆధిపత్య కులాల చరిత్రకారులు మట్టిలో కప్పేశారన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఏరుకొండ సుధీర్ గౌడ్, వెనికేపల్లి,సైదాపూర్ గౌడ్ సంఘం అధ్యక్షులు తాళ్లపల్లి తిరుపతి గౌడ్ దొనికేన రమేష్ గౌడ్, తాళ్లపల్లి మల్లయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వరకట్న వేధింపులతో వివాహిత ఆత్మహత్య

**చందుర్తి(జనం సాక్షి):** మండలంలోని సనుగుల అనుబంధ గ్రామం జలపతి తండా కు చెందిన గుగులోతు శోభ( 25 )అనే వివాహిత మంగళవారం పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడింది. వీర్నపల్లి మండలం గర్జనపల్లి గ్రామానికి చెందిన బానోత్ హీరిభాయ్, శంకర్ ల కుమార్తె శోభను జలపతి తండాకు చెందిన జలంధర్ కి ఇచ్చి ఆరు సంవత్సరాల క్రితం వివాహం చేశారు. వివాహ సమయంలో కట్న కానుకలు సంఘటన స్థలానికి సిఐ. వెంకటేశ్వర్లు, ఎస్సై. శ్రీకాంత్ చేరుకొని శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం సిరిసిల్ల ఏరియా హాస్పిటల్ కి తరలించారు. తహసిల్దార్ శ్రీనివాస్ మృతదేహానికిపంచ నామనిర్వహిం చారు .మృతురాలికి కుమారుడు(3 ) ఉన్నారు, శోభ కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు భర్త జలంధర్, మామా బాలు, అత్తలు ముని, పారవ్వ పై వరకట్న మరణం కేసు నమోదు చేసి డిఎస్పి నాగేంద్ర చారి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు.

## ఆర్యవైశ్య సంఘ అధ్యక్షునిగా కొనసాగించాల

**ముస్తాబాద్ ఏప్రిల్ 2 (జనం సాక్షి )** ముస్తాబాద్ మండల ఆర్యవైశ్య సంఘ అధ్యక్షునిగా తనను కొనసాగించాలని పడమటింటి శ్రీనివాసు పేర్కొన్నారు. సంఘ అభివృద్ధి కోసం, సంఘ సభ్యులు అందరితో ఉండి సమన్వయంతో కలిసి మెలిసి పనిచేస్తానని తెలిపారు. సంఘంలో కమ్యూనికేషన్ గ్యాప్ వల్ల వైశ్య సోదరులు తనను అపార్థం చేసుకున్నట్లుగా భావిస్తు న్నానని, దీనిపై సదా క్షమించాలని అన్నారు.

# అక్రమ పట్టాలపై కలెక్టర్ ఫిర్యాదు




**ముస్తాబాద్ ఏప్రిల్ 2 ( జనం సాక్షి)** ముస్తాబాద్,మండల కేంద్రంలోని మొరాయిపల్లి గ్రామ శివారులో గల సర్వేనెంబర్ 27 లో గల నాలుగు ఎకరాల9, గుంటల భూమి మొత్తం పట్టా చేసుకోవడం జరిగిందని కొంతమంది దళితులు ఆ యొక్క పట్టా భూమిలో 65 మంది హక్కు కలిగి ఉన్నారు ఆ యొక్క భూమిని 65 మందికి పట్టా చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గారికి ఫిర్యాదు చేయడం జరిగిందని, పల్లె విజయ్, పల్లె రాములు, పల్లె నరసయ్య ,రాజయ్య పల్లె వెంకట నరసయ్య, సోమ బాలయ్య, పల్లె లక్ష్మి పల్లె రాజవ్వ, పల్లె కనకవ్వ , సోమలక్ష్మి, కలెక్టర్ కు ఫిర్యాదు చేయడం జరిగింది అని తెలిపారు. సడిమల ఎల్లమును వివరణ కోరగా నాపై ఫిర్యాదు చేసినటువంటి వ్యక్తులకు 2005లో ఇళ్లకు పట్టాలి ఇవ్వడం జరిగింది, మరియు ప్రభుత్వ.11 ఎకరాల భూమి 11 మందికి ఒక్కొక్కరికి ఎకరం భూమి ఇవ్వడం జరిగింది, అందులో నుండి 5 ఎకరాల భూమి అమ్ముకున్నారని వారిపై కూడా ఆర్డీవో గారికి ఫిర్యాదు చేయడం జరిగిందిని తెలిపారు. సడి మెల్ల ఎల్లంపాల్గొన్నారు.

## మెగా కంపెనీ సిబ్బందిపై మత్స్య శాఖ అధికారులకు ఫిర్యాదు



**మంథని, (జనంసాక్షి) :** అక్రమంగా సరస్వతి పంపు హౌస్ లో చేపలు పట్టిన మెగా కంపెనీ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని, గ్రావిటీ కెనల్ లో చేపలు పట్టుటకు తమకు అనుమతి ఇవ్వాలని కోరుతూ పెద్దపల్లి జిల్లా మత్స్యశాఖ అధికారి భాస్కర్ తో పాటు పెద్దపల్లి జిల్లా మత్స్య సహకార సంఘం జిల్లా అధ్యక్షులు కొలిపాక నర్సయ్య కి, జిల్లా డైరెక్టర్ పోతారవేని క్రాంతి కి, తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు పిల్లి చంద్రశేఖర్ కి, గుంజపడుగు మత్స్య సహకార సంఘం అధ్యక్షులు మబ్బు శంకర్ కి మంగళవారం తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ రాష్ట్ర యువజన ఉపాధ్యక్షుడు విరబోయిన రాజేందర్ వినతి పత్రాలను సమర్పించారు. ఆయన వెంట మత్స్యకారులు సాదుల సదానందం, సాదుల మల్లేశ్, సాదుల కృష్ణ , ఉదరి శివ తదితరులు ఉన్నారు.